**ENADU**

30 AUG 2020

## కొవిడ్ ఆసుపత్రిలో మరుగుదొడ్డి శుభ్రం చేసిన మంత్రి



యానాం: కొవిడ్ ఆసుపత్రుల్లో రోగులకు అందుతున్న వైద్యసేవలు తనిఖీ చేసేందుకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం పుదుచ్చేరిలోని మహాత్మాగాంధీ ఆసుపత్రికి వెళ్లారు. మరుగుదొడ్డి అపరిశుభ్రంగా ఉండడంతో దాన్ని శుభ్రం చేశారు. తాను శుభ్రం చేస్తానని సంబంధిత ఉద్యోగి పేర్కొనగా ముందే ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సదుపాయాల లేమిపై రోగులు ఇచ్చిన ఫిర్యాదులపై అధికారులతో చర్చించారు.

● **యానాం:** ప్రైవేటుగా కరోనా పరీక్షలు చేయించుకున్న వారు వివరాలు తెలియజేయాలని పాలనాధికారి శివరాజ్‌మీనా ఆదేశించారు.

**ANDHRA JYOTHI**

30 AUG 2020

## మంత్రి మల్లాడి పరామర్శ



కొవిడ్ బాధితులతో మాట్లాడుతున్న మల్లాడి

యానాం, ఆగస్టు 29: కొవిడ్ బాధితులను శనివారం మంత్రి మల్లాడి కృష్ణారావు పరామర్శించారు. పుదుచ్చేరిలోని ఆరుపడైవీటడు మెడికల్ కళాశాల, మహాత్మాగాంధీ ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని కొవిడ్ వార్డుల్లో బాధితులతో ఆయన మాట్లాడారు. ఆసుపత్రుల్లో బాత్‌రూమ్స్ అధ్వానంగా ఉండటంతో సిబ్బందిపై మంత్రి మండిపడ్డారు. దీంతో మంత్రి బ్రాష్‌లో బాత్‌రూమ్‌ను శుభ్రం చేశారు. యానాంలో 41 కరోనా కేసులు నమోదయ్యాయి. కేసుల సంఖ్య 841కి చేరాయి. పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా 4,834 కేసులు యాక్టివ్‌లో ఉన్నాయని మంత్రి మల్లాడి తెలిపారు.

### వివరాలు తెలపాలి

యానాంలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో కరోనా పరీక్షలు చేయించుకుని చికిత్స పొందుతున్న వారు వివరాలను ప్రభుత్వానికి తెలపాలని పరిపాలనాధికారి శివరాజ్ మీనా కోరారు. వివరాలు తెలిస్తే వారి బంధువులు బయటకు తిరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి ఆరోగ్యసమస్యలు తలెత్తినా సమీప ఏఎన్ఎం, ఆశావర్కర్లకు తెలియజేయడంతో పాటు తనకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. ఇకపై యానాంలోనే కరోనా పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

**PRAJA SAKTHI**

30 AUG 2020

## మృతదేహం స్వాధీనం

యానాం : బాలయోగి వారధి పైనుంచి గోదావరిలో ఈ నెల 26న దూకి ఆత్మహత్యకు పాల్పడిన జిక్రియ నగర్‌కు చెందిన నున్న రామకృష్ణారావు మృతదేహాన్ని పోలీసులు శనివారం గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ వ్యవస్థాపకుడైన రామకృష్ణ మృతదేహాన్ని యానాం టైడన్ లాకుల్ వద్ద స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈనెల 25న గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన వారి మృతదేహాలు ఇంకా లభ్యం కాలేదని, గాలింపు చర్యలు చేపట్టామని వెల్లడించారు.

## మురుగుదొడ్లు శుభ్రం చేసిన మంత్రి

యానాం : పాండిచ్చేరిలో కరోనా రోగులు ఉపయోగించే మరుగుదొడ్లను ఆరోగ్య మంత్రి శుభ్రం చేసి రోగులను, సిబ్బందిని ఆశ్చర్య పరిచారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఆరోగ్య ఆసుపత్రిని శనివారం ఆయన పరిశీలించారు. రోగులు ఉపయోగించే మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే ఆయన మరుగు దొడ్లను ఆయన శుభ్రం చేశారు. అనంతరం మెడికల్ కాలేజీని సందర్శించారు.